నవభూమి
జిల్లా అనుబంధం
14 జనవరి,2024 మంగళవారం | పేజీలు:6
www.epaper.navabhoomi.in

# ఉత్సాహంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పొదిలి-నవభూమి:** మానవతా స్వచ్ఛందసేవ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్వీ గార్డెన్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మహిళల ముగ్గుల పోటీలు, కోలాటం, కుర్చీలాట, హరిదాసుల కీర్తనలు సాంప్రదాయ వంట కాలు కళ్లకు కట్టేలా తెలియజేస్తూ అలరించాయి. ముందుగా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ముగ్గు లను అందంగా అలంకరించారు. వనజాక్షి ఆధ్వర్యంలో మార్కాపురం నుంచి వచ్చిన కోలాటబృదం ప్రదర్శించిన కోలాటం అక్కడికి వచ్చిన ప్రజలను ఎంతగానో అలరించింది. మహమ్మద్ రఫీ, బండి అశోక్ బృదంతో ఏర్పాటు చేసిన పాటకచేరి, నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా సాంప్రదాయ వంటకాలను తయారు చేసి కార్యక్రమా నికి వచ్చిన ప్రజలకు రుచి చూపించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లా డుతూ ప్రస్తుత కాలంలో మన సంప్రదాయాలు కనుమరుగౌతున్న తరుణంలో మాన వతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యం లో సాప్రదాయాలను గుర్తు చేస్తూ కార్యక్రమం నిర్వహిం చడం శుభపరిణామమన్నారు. ఆట, పాటల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాన వత సభ్యులు సామంతపూడి నాగేశ్వరరావు, శ్రీని వాసరావు, కల్లం సుబ్బారెడ్డి, యల మందారెడ్డి, శ్రావణి, తానికొండ వెంకట్రావు, మేడా నరసింహారావు తది తరులు పాల్గొన్నారు. పోలీసు స్టేషన్‌కు సంక్రాంతి శోభ. స్థానిక పోలీసు స్టేషన్‌లు సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి. భోగి, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని మార్కాపురం టౌన్, రూరల్ పోలీసు స్టేషన్‌లకు చెందిన మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డు సిబ్బంది రెండు స్టేషన్‌ల ముందు సాంప్రదాయబద్దంగా కల్లాపి చల్చారు. సంక్రాంతిని ఆహ్వానిసూ పలు రకాల రంగులతోరంగవళ్లులను కళాత్మకంగా తీర్చిదిద్దారు. పట్టణంలోని కుసుమ హరనాథ మందిరం ఆవరణలో నియోజకవర్గ దేవాలయాల కమిటీ, విశ్వహిందూ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి 4 బహుమతులతోపాటు పది మంది కన్సోలేషన్ బహు మతులు విజేతలకు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతి అందజేశారు. ప్రథమ విజే తగా బెల్లం హిమబిందు, ద్వితీయ బహుమతి దుద్యాల వందన, తృతీయ బహుమతి తూర్పునాటి నరసమ్మ, నాల్గవ బహుమతి గాదంశెట్టి అంకితసాయి దక్కించు కున్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు చేరెడ్డి యర్రారెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్‌రెడ్డి, వేంకటేశ్వరస్వామి దేవస్థాన అధ్యక్షులు వీరయ్య, వివిధ వర్గాల ప్రతినిధులు కిరణ్, బాలు, నాగేశ్వరరావు, నరసింహారావు, దాతలు పాల్గొన్నారు.

# ఆర్లబండశ్రీశ్రీ అంబాబావని దేవి రథోత్సవం



## కోడి పందేల స్థావరాలపై
# ముమ్మరంగా దాడులు

**బాపట్ల - నవభూమి:** బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు సోమవారం కోడిపందాల స్థావరాలపై విస్తృతంగా రైడ్‌లు నిర్వహించారు. చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతెనవారిపాలెం, కొత్తపాలెం, పిట్లవాని పాలెం గ్రామాల పరిధిలోని కోడిపందాల స్థావరాలపై చందోలు ఎస్సై స్వామి శ్రీనివాస్, వారి సిబ్బంది రైడ్ చేసి మొత్తం 7గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 5 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేటపాలెం గ్రామ శివారులలో కోడిపందాలు ఆడుతున్న వారిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి రెండు పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. అడవులదీవి పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంపట్నం మండలం దిండి పంచాయతీ కేశనవారిపాలెం గ్రామ పొలాలలో కోడిపందాలు నిర్వహిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుండి ఒక పందెంకోడిని స్వాధీనం చేసుకున్నారు.
చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తూర్పుపాలెం పొలాల్లో రైడ్ చేయగా నలుగురు మనుషులను, రెండు కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. చందోలు, చుండూరు, అడవుల దీవి, చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ ల పరిదిల్లో పలు కోడిపందాల స్థావురాలపై నిర్వహించిన దాడులలో మొత్తం 16 మందిని అదుపులోకి తీసుకొని 10 పందెం కోళ్లను స్వాధీన పరుచుకొని, రూ.7,640 నగదు సీజ్ చెయ్యడం జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా కోడిపందాలు, పేకాట వంటి చట్ట వ్యతిరేక జూద క్రీడల్లో పాల్గొన్న, నిర్వహించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.





# డిసిఆర్ యువసేన ఆధ్వర్యంలో దాట్ల చక్రవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### డిసిఆర్ యువసేన అభిమానులు కేక్ కట్ చేసి.. జన్మదిన వేడుకలు నిర్వహించారు

### డిసిఆర్ జన్మదినం సందర్భంగా నిరుపేదలకు అన్నదానం





**నెల్లూరు,జనవరి 13, నవభూమి:**:తెలుగుదేశం పార్టీ యువ నేత దాట్ల చక్రవర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా దాట్ల చక్రవర్ధన్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ముత్తుకూరు గెట్ సెంటర్ దగ్గర బాణ సంచా కాల్చి.. కేక్ కట్ చేసి.. దాట్ల చక్రవర్ధన్ రెడ్డికు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సుమారు 100 నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిఆర్ యువసేన అభిమానులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యువ నేత దాట్ల చక్రవర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిరుపేదలకు అన్నదానం నిర్వహించామన్నారు. స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ.. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్న దాట్ల చక్రవర్ధన్ రెడ్డి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో దాట్ల చక్రవర్ధన్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి, ప్రసాద్,విజయ్,ముని,హామీద్,ఆఫీత్,నాగరాజు నాగేంద్ర,సురేంద్ర,గురు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

### షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**పొదిలి, జనవరి 13 నవభూమి** తెలుగు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సుఖ, సంతోషలతో జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా అన్నారు. ప్రకాశం జిల్లా ప్రజలందరూ సంక్రాంతి, కనుమ పండుగలను ఇంటిల్లపాది, బంధువులు స్నేహితులు మధ్య ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు, సంతోషాలు నిండాలని ఆ దేవదేవుని కృపతో సిరి సంపదలు, భోగ భాగ్యాలతో, రైతుల ఇంట ధాన్యపు రాసులతో, పశు సంపదతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ప్రకాశం జిల్లా ప్రజలకు సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

### పేద దళితుల భూములపై అక్రమంగా కేసు పెట్టి ఇబ్బందులు పెడుతున్న

# గ్రామదీప్ చైర్మన్ అరెస్ట్ చేయాలి

- ◆ దళితులు అంటే అంత చులకన పేద దళితులను ప్రభుత్వం సైతం ఆదుకోవాలి
- ◆ గ్రామ్ దీప్‌పై దళితులు నిరసన దిష్టిబొమ్మ దగ్ధం







**దెందులూరు జనవరి 13 నవభూమి** దళితులు అంటే అగ్రవర్ణాలైనా గ్రామ్ దీప్ కు చిన్న చూపని అర ఎకరం లోపు వ్యవసాయం చేసుకుంటున్న పేద దళితులపై కోర్టుకు వెళ్లి గ్రామ్ దీప్ పేద దళితులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందంటూ దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన దళిత సంఘం నాయకులు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దెందులూరు మండలం కొవ్వలి నాలుగు రోడ్ల కూడలి వద్ద 70 సంవత్సరాలుగా దళితులు కొవ్వలి గ్రామంలోని చెరువు ఆయకట్టులో గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా గ్రామస్తులకు తెలియపరచి భూములు లేని పేద దళితులు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబం జీవనం చేసుకుంటున్న జీవనాన్ని పోగొట్టే విధంగా కోర్టుకు వెళ్లి తీవ్ర మనోవేదన గురి చేస్తున్న గ్రామదీప్ చైర్మన్ ను వెంటనే అరెస్ట్ చేసి పేద దళితులకు న్యాయం చేయాలంటూ 300 మంది దళిత కుటుంబ సభ్యులు రోడ్డుపై నిరసన తెలిపారు. అనంతరం సంక్రాంతి సంబరాలు జరుగుతున్న కొవ్వలి హై స్కూల్ వద్దకు చేరుకుని పేద దళితులను ఆదుకోవాలని శాంతియుతంగా నిరసన చేపట్టారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి అక్కడినుంచి పంపించి వేయడంతో శాంతియుతంగా కొవ్వలి దళిత సంఘం నాయకులు గ్రామస్తులు చెరువు వద్ద గ్రామ్ దీప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు. మరియు కొవ్వలి దళితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### కన్నుల పండుగగా ఆర్లబండశ్రీశ్రీ అంబా భవాని

# దేవి రథోత్సవం

- ◆ కన్నుల పండుగగా ఆర్లబండశ్రీశ్రీ అంబాభవాని దేవి రథోత్సవం
- ◆ రథోత్సవంలో పాల్గొన్న తిక్కరెడ్డి, రాఘవేంద్ర రెడ్డి

**కోసిగి.జనవరి13 నవభూమి** కొలిచే వారికి కొంగుబంగారమైన శ్రీశాంభవి మాత ఆర్లబండ శ్రీశ్రీ అంబాబావని దేవి రథోత్సవం సోమవారం నాడు మఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మఠ్రిస్వాముల తాత ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది.ఉదయంనుండే భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి శ్రీశ్రీ అంబాబావని దేవిని, శ్రీశ్రీ వెంకవదూత ను శ్రీశ్రీ గురుస్వాముల తాతను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయంనుండే ఆర్లబండ కొండ శాంభవి నామస్మరణతో మారుమ్రోగింది.అనంతరం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సద్గురు మఠ్రిస్వాముల తాతను, శ్రీ కృష్ణ స్వామి ని దర్శించుకొని వారి ఆశీర్వాదం పొందారు.అనంతరం సాయంత్రం అమ్మా వారి మూలవిరాట్ ను పల్లకిలో ఉంచి, పీఠాధిపతులు మఠ్రిస్వాముల తాతను శ్రీ కృష్ణ స్వామి ని ఉరేగింపుగా కొండపై నుండి కిందకు తీసుకువచ్చి అమ్మా వారి మూలవిరాట్ ను రథం లో ఉంచి పీఠాధిపతులు మఠ్రిస్వాముల తాత సమక్షంలో పూజలు నిర్వహించి తరలివచ్చిన వేలాది మంది భక్తుల హర్షధ్వనుల మధ్య రథమును అమ్మా వారి సన్నిధి వరకు లాగి యదస్తానంలో ఉంచారు. రథోత్సవం కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కరెడ్డి, ఆయన వర్గీయులు అలాగే మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి లు మండల టీడీపీ నాయకులు వేరువేరుగా వెళ్లి అమ్మా వారికి ప్రత్యేక పూజలు చేసి మఠ్రిస్వాముల తాత ఆశీర్వాదం పొంది .రథోత్సవం లో పాల్గొన్నారు.అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు సైతం జాతరలో పాల్గొన్నారు.జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ మంజునాథ్ ఆధ్వర్యంలో ఎస్సై చంద్రమోహన్ భారీ బందోబస్తు నిర్వహించారు.



## మల్లేష్ కుటుంబానికి యాభై వేల ఆర్థిక సహాయం : సమతా సైనిక్ దళ్

### జాతి కోసం తన కుటుంబానికి త్యాగం చేసిన అమరుడు మల్లేష్ - రంగయ్య కుటుంబానికి అండగా సమతా సైనిక్ దళ్



**ఎమ్మిగనూరు, జనవరి 13 –నవభూమి:** మరణించిన కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన సమతా సైనిక్ దళ్ నాయకులు రంగయ్య,ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నియోజకవర్గం దైవందిన్నె గ్రామ సమతా సైనిక్ దళ్ రాయలసీమ నాయకులు మాల మల్లేష్ మరణం యావత్తు జాతిని తీవ్రంగా కలిచివేసింది. మల్లేష్ అంతిమ యాత్ర లో వేలాదిగా తరలి వచ్చి సమతా సైనికులు మరియు జాతి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. తీవ్ర శోకం లో నిండిన కుటుంబం కి యావత్తు జాతే అండగా నిలబడి మానవత్వం తో తోచిన చిన్న సహాయం సహకారాలు అందించారు వారికి పేరు పేరునా రంగయ్య కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు పాలేటి మహేశ్వర్ మరియు పిల్ల సురేంద్ర బాబు ఆదేశాల మేరకు ఈరోజు కుటుంబం ని పరామర్శించి ధైర్యం కోల్పోవద్దని ఊరి పెద్దల సమక్షంలో అక్షరాల యాభై వేల రూపాయలు కుటుంబం కి రంగయ్య అందించారు. రానున్న రోజుల లో మరిన్ని సహాయసహకారాలు అందిస్తాం అని కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉండి ముందుకు నడిపిస్తాం అని రంగయ్య తెలిపారు. జాతి ప్రజలను ఉదేశించి ఎవరు అధైర్యపడ్డద్దు అని అందరికి ఎప్పుడు అందుబాటులో ఉంటా అని త్వరలో అందరిని గ్రామ గ్రామ న కలిసి తిరిగి మన ఐక్యత ను చాటుతాను అని రంగయ్య తెలిపారు.కార్యక్రమం లో జిల్లా సమతా సైనిక్ దళ్ యూత్ వింగ్ అధ్యక్షులు గుడికల్ నల్లన్న, జిల్లా నాయకులు బలరామ్, రాముడు, మహేష్,తారక్, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేడుకలు ప్రతిఇంటా ఆనందాన్ని నింపాలి

### విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్



**అద్దంకి, –నవభూమి:** సంక్రాంతి, కనుమ పర్వదినాల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు,తెలుగుదేశం పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేదికలుగా మారతాయని,ప్రత్యేకించి గ్రామాల్లో నెలకొనే సందడి అనిర్వచనీయమైనదని,ధాన్య సిరులు,సిరి సంపదలతో రైతులు జరుపుకునే సంక్రాంతి వేడుక తెలుగువారి సాంప్రదాయాలకు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించిందని మనందరిలో ప్రేమ,ఆప్యాయత, స్నేహం, సోదరభావం ఆవశ్యకతను ఆలోచనలను సంక్రాంతి పండుగలు ప్రేరేపిస్తుందని,అలాగే పతంగుల సందడిలు,భోగి మంటలు,పిండి వంటలు, గ్రామాల్లో సంక్రాంతి శోభను ఇనుమడింప జేస్తాయన్నారు. రాష్ట్ర ప్రజలందరూ మకర సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని మంత్రి గొట్టిపాటి ఆకాంక్షించారు.

### లైనింగ్ పనుల మొదలైతే అనంత జిల్లా రైతాంగం

# తీవ్రంగా నష్టపోతారు

- 6,300 క్యూసెక్కుల నీటిని 3 800 క్యూసెక్కులకు తగ్గించారు
- లక్ష మంది రైతులు వలస వెళ్తారు
- అమరావతిరాజధాని కోసం ఇచ్చిన 35వేలకోట్ల నిధులను ముంపు నివారణకు, వరదకాలువలకు కేటాయింపు



**అనంతపురం –నవభూమి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి సంక్రాంతికి సంక్రాంతి కానుకలు ఇచ్చేవారని ఆ కానుకలను కూడా ఎత్తివేసి సంక్రాంతి కానుకగా రైతులను నట్టేట ముంచడానికి చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని రెండవ దశ లైనింగ్ పనులు మొదలు పెట్టడం వల్ల అనంత జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఐదు లక్షల ఎకరాల సాగులో భూగర్భ జలాలు తగ్గిపోతాయని లక్ష మంది సాగు చేసే రైతులు కూడా వలస వెళ్లి పరిస్థితి ఉంది హంద్రీనీవా కాలువ వెడల్పు చేసిన తర్వాత అనంతపురం జిల్లా నుండి చిత్తూరు జిల్లాకు నీటిని తీసుకెళ్లాలని అలా కాకుండా లైనింగ్ పనులు చేసి చిత్తూరు జిల్లాకు నీటిని తీసుకెళ్లేందుకు చంద్రబాబు నాయుడు ప్రయత్నం సాగిస్తున్నారని గతంలో హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి అనంత జిల్లాలో ప్రతి చెరువుకు నీరు అందిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా రైతులను నట్టేట ముంచడానికి కంకణం కట్టుకున్నారు.. ఇప్పటికైనా లైనింగ్ పనుల జీవోను రద్దుచేసి హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి అనంత జిల్లా రైతంగానికి న్యాయం చేయాలని లేకపోతే రైతుల పక్షాన వైసీపీ పార్టీ పోరాటం చేస్తుందని వైఎస్ఆర్సిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతపురం నగరంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా అంటే ఎంతో అభిమానం అని పదేపదే చెబుతుంటారని ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 14 మంది ఎమ్మెల్యేలను ఇద్దరు ఎంపీలను కూటమి ప్రభుత్వానికి ఇస్తే రైతులకు ప్రజలకు మోసం చేస్తున్నారని విమర్శించారు. అనంతపురం జిల్లాకు చెందిన మంత్రి పయ్యావుల కేశవ్ , మరొక మంత్రి సత్య కుమార్లు ఈ విషయాన్ని వెంటనే గుర్తించి లైనింగ్ పనులను ఆపివేయాలి లేకపోతే రైతుల పక్షాన వైసిపి పార్టీ పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. గతంలో 6300 క్యూసెక్కుల నీటినీ విడుదల చేస్తుంటే చంద్రబాబు నాయుడు 3800 క్యూసెక్కులకు తగ్గించారని 3800 క్యూసెక్కుల నీటిని 120 రోజులు వదిలిన 40 టీఎంసీల నీరు వచ్చిన లైనింగ్ పనుల వల్ల అనంతపురం కర్నూలు జిల్లాల రైతులు కు తీవ్ర నష్టం జరుగుతుందని చిత్తూరు జిల్లాకు అక్కడ నుంచి నీటిని తీసుకుపోవడం వల్ల 20 టీఎంసీలు నీరు కర్నూలు అనంతపురం జిల్లాలకు రావని 20 టీఎంసీల నీరు తగ్గడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు వ్యవసాయం దండగ అన్నారని ఆ పద్ధతిని నేడు కొనసాగించేందుకు చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే విమర్శించారు. అమరావతి రాజధాని కోసం 35 వేలకోట్ల నిధులను కేటాయిస్తే ఆ నిధులను వరద ప్రాంతాలకు, ముప్పు ప్రాంతాల్లో పనులకు టెండర్లు పిలవడం జరిగింది అన్నారు. ఆ టెండర్లు ద్వారా కమిషన్లు తీసుకోవడానికి చంద్రబాబు నాయుడు ఆ నిధులను డైవర్ట్ చేస్తున్నారన్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో హంద్రీనీవా కాలువలను పూర్తి చేసి తద్వారా కాలువలను నింపడం చెరువులను నింపడం వల్ల భూగర్భ జలాలు పెరగడంతోపాటు రైతులు లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేశారని మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి గుర్తు చేశారు. రైతులకు తాగునీరు సాగునీరు అందించిన ఏకైక వ్యక్తి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో కరువు లేదని రైతులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లలేదని రైతులు ప్రజలు ఎంతో సుభిక్షంగా ఉన్నారన్నారు. వైసిపి ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హంద్రీనీవా కాలువ వెడల్పు చేయడానికి వందల కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు పయ్యావుల కేశవ్, సత్య కుమార్ స్పందించి లైనింగ్ పనులు ఆపాలన్నారు. హంద్రీనీవా కాల్వ వెడల్పు చేసి పిల్ల కాల్వలు పూర్తి చేసి అనంతపురం జిల్లా రైతంగానికి న్యాయం చేయాలని లేకపోతే రైతుల పక్షాన పోరాడుతామని మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు.

# నీటి సమస్యను పరిష్కరించాలి

**పెద్దదోర్నాల–నవభూమి:** తమ గూడెంలో తాగునీటి సమస్యను పరిష్క రించాలని చెంచుగిరిజన మహిళలు ఆదివారం ఖాళీ బిందెలతో రోడ్డుపై ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని బయన్నగూడెంలో పది రోజులుగా నీటికి ఇబ్బందులు తలెత్తు తుండడంతో చెంచు గిరిజన మహిళలు చిన్న దోర్నాల వద్ద దోర్నాల–మార్కాపురం రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఒక బోరుబావి ఉందని అయితే అందులో మోటారు పడిపో యిందన్నారు. నీళ్లు కూడా అడుగంటడంతో పంచాయతీ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ క్రమంలో ఆర్‌డీటీ సంస్థ ఆధ్వర్యంలో కొన్ని రోజులు ట్యాంకరుతో నీటిని సరఫరా చేశారన్నారు. ఇప్పుడు వాళ్లు కూడా నిలిపి వేయ డంతో వ్యవసాయ మోటార్ల వద్ద తెచ్చుకుం టూ కాలం గడుపుతు న్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం పంట లకు నీరు సరిపోవడం లేదని రైతులు కూడా నీరు ఇవ్వడం లేదన్నారు. దీంతో నీటికి కష్టాలు పడుతున్నామన్నారు. తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ నినాదాలు చేశా రు. గ్రామస్థుల ఆందోళనతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. దీంతో ప్రయాణి కులు పోలీసుస్టేషనుకు పిర్యాధు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై మహేష్ గిరిజనులతో మాట్లాడి విషయం తెలుసుకొని పంచాయతీ అధికారులతో చర్చించారు. రేపటి నుంచి నీటిని అందిస్తామని హామీ ఇవ్వడంతో గిరిజనులు ఆందోళన విరమించారు. దీంతో వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి.



## నేడు కొవ్వలికి ఎమ్మెల్సీ డాక్టర్ బి రవీంద్రబాబు రాక



**దెందులూరు . -నవభూమి:** కొవ్వలి గ్రామానికి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ మాజీ ఎంపీ డాక్టర్ పి రవీంద్రబాబు మంగళవారం విచ్చేస్తారని ఎమ్మెల్సీ వ్యక్తిగత కార్యదర్శి రాజు తెలిపారు. ఎమ్మెల్సీ స్వగృహంలో కుటుంబ సభ్యుల పరామర్శ అనంతరం గ్రామస్తులు కలిసి మాట్లాడుతారాని వివరించారు

## 12 పేకాట రాయుళ్లు అరెస్ట్: ఎస్సై వెంకటేశ్వర్లు



**వేటపాలెం,జనవరి 1-నవభూమి:** వేటపాలెం మండలంలో అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించే ఉద్దేశంతో ఎస్పి తుషార్ డూడి ఆదేశాల మేరకు %ూ×% వెంకటేశ్వర్లు సోమవారం విగ్నేశ్వర స్వామి కాలనీలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ 16,100 స్వాధీన పరుచుకున్నట్లు %ూ×% తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు %ూ×% పేర్కొన్నారు. పండుగ సందర్భంగా స్టేషన్ పరిధిలో స్టేషన్ పరిధిలో ఎలాంటి ఎవరైనా జూదం ఆడుతున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## హెూమియో వైద్యశాల డాక్టర్‌గా మౌనిక లోకేష్ బాధ్యతలు

**మాడుగుల -నవభూమి:** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో హెూమియో వైద్యశాల వైద్యురాలిగా మౌనిక లోకేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.చీడికాడ మండలం లోని ఖండివరం గ్రామానికి చెందిన ఈమె బదిలీపై ఎమ్.కోడూరు గ్రామానికి వచ్చి బాధ్యతలు చేపట్టారు.ఈ వైద్యశాలలో ఇప్పటి వరకు పాడేరు కు చెందిన చెందిన డాక్టర్ డిపుటేషన్ పై ఇక్కడ విధులు నిర్వర్తించారు.తాజాగా డాక్టర్ మౌనిక బదిలితో పూర్తి స్థాయి వైద్యుల నియామకం జరిగింది.గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆమెకు స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయనకు మౌనిక వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పడాల అప్పల నాయుడు , కొన అప్పల నాయుడు,గెంజి జగదీష్ , జల్లి హరి ప్రసాద్,గోకాడ లక్ష్మీ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ నిధులపై విచారణ చేపట్టాలి

- ఎస్సీ నిధులు మెక్కేన మెప్మా మహిళా సంఘం నాయకురాలు
- స్పందించని జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్, మెప్మా పీడీ నాగ శివ లీల
- ఎస్సీ నిధులు మెక్కేసిన మాజీ మహిళ అధ్యక్షురాలుకి కేంద్రం గుర్తింపా
- ఒక్కరికే ఎన్ని రాయితీ రుణాలు మంజూరు ఎలా..?
- ఖండించిన టిడిపి దళిత సంఘ నాయకులు



**ఎమ్మిగనూరు, జనవరి 13 -నవభూమి:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా విభాగంలో ఎస్సీ ఎస్టీ నిధులు దుర్వినియోగం చేసిన మహిళ సంఘం నాయకురాలు పై విచారణ చేపట్టాలని ఉన్నతాధికారులను దళిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు నియోజవర్గ తెదేపా దళిత నాయకులు దావీదు, అంబేద్కర్, కదిరికోట సాలెం, దేవదాసు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నాగరాజు,మాట్లాడుతూ, మహిళా సంఘాల పరివర్తన పేరుతో జరిగిన అవినీతి చరిత్ర మరోసారి వెలుగులోకి వచ్చింది.గత వైసిపి ప్రభుత్వ హాయంలో ప్రారంభమైన ఈ అవినీతి వ్యవహారాలను ఇప్పటివరకు సరి చేయకపోవడం తీరా ఆ అవినీతి భాగస్వామికి భారత రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందించడం ప్రజాస్వామ్యానికి మరోక మచ్చగా నిలిచింది డిఆర్డిఏ మెప్మా పిడిగా ఉన్న ప్రస్తుతం మహిళా అధికారిని నాగ శివ లీల ల వైసిపి ప్రభుత్వం హయాంలో నియమించిన మహిళా సంఘ నాయకురాలు పి హేమలత రెడ్డి తో కలిసి తమదైన శైలిలో ప్రభుత్వ నిధులను కొల్లగొట్టడం జరిగిందని మహిళా సంక్షేమం పేరుతో కేటాయించిన నిధులను పక్కదారి మల్లించి అసలు ప్రయోజనాలేవి సాధించకపోవడం బాధాకరం. ఎస్సీ ఎస్టీ నిధులను రెడ్డి సామాజిక వర్గానికి మళ్ళించి వారికే ప్రయోజనం కలిగించారు ఫిష్ ఆంధ్ర షెడ్లు నిర్మాణం పేరిట ఎలాంటి పనులు చేయకుండా కేవలం కాగితాల మీదే షెడ్లు చూపించి నిధులను అపహరించారు. మహిళా సంఘాలకు కేటాయించిన నిధులను అనర్హులకు పంపిణీ చేయడం జరిగింది పలు మహిళా సంఘాలు సరైన గుర్తింపు లేకుండా ఫైళ్ళ ద్వారా మాత్రమే నడిచాయి ప్రాంతీయ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లోకి మళ్ళించడం జరిగింది మరి జిల్లా కలెక్టర్ అసలు ఈ సంఘటనలపై విచారణ చేయకుండా పాత రికార్డులను ఎలా అనుమతించారు. మహిళా సంఘం పేరుతో దోచుకున్న వ్యక్తిని నిజమైన నాయికగా ఎలా గుర్తించారు వైసిపి ప్రభుత్వం హాయంలో ప్రారంభమైన ఈ అవినీతి వ్యవస్థ ఎలాంటి అభివృద్ధి చేయకుండా నిధులు దోచేశారు అప్పటి పాలకులు వీటిని ప్రోత్సహించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని కోల్పోయారు అలాంటి అవినీతి ఆమె చేసిన ఆమెకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందించడం నిజమైన మహిళా సంఘ నాయకుల పై చేసిన అవమానం కాదా. ఈ అవార్డు అవినీతి చరిత్రల గౌరవానికి కాదు నిజమైన సేవకులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం వైసిపి ప్రభుత్వ హాయంలో జరిగిన అవినీతి అనర్హతకు నిదర్శనం. ఎన్డీఏ ప్రభుత్వం కర్నూలు జిల్లా కలెక్టర్ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి మరియు ఉన్నతాధికారులు వెంటనే ఈ వ్యవహారంపై దృష్టి పెట్టి అవినీతి భాగోతంపై పూర్తిస్థాయిలో పరిశీలించి ఎస్సీ ఎస్టీ నిధులు దుర్వినియోగం చేసిన కర్నూలు జిల్లా డిఆర్డిఏ మెప్మా పిడి నాగ శివ లీల పైన మరియు మహిళా సంఘం నాయకురాలు పి హేమలత రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో టీడీపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు హాలహార్వి దావీదు,పట్టణ ఏడవ వార్డు టిడిపి ఇంచార్జ్ అంబేద్కర్,టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరికోట షాలెం, ఎమ్మిగనూరు నాయకులు గుడికల్ దేవదాస్,ఏడో వార్డు టిడిపి నాయకులు వై శివ సూర్యనారాయణ, ఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందడి

**ఆమదాలవలస, -నవభూమి:** జిల్లావ్యాప్తంగా సంక్రాంతి సందడి నెలకొంది. అన్ని పండుగలు కన్నా.. సంక్రాంతికి ఓ ప్రత్యేకత ఉంది. కాలగమనంలో ఎన్నిమార్పులు వచ్చినా సంక్రాంతి శోభ మాత్రం మసకబారదు. ముంగిట్లో భోగిమంట.. వాకిట్లో ముగ్గులు.. రైతన్నల లోగిళ్లలో ధాన్యపురాశులు .. పసుపు కుంకములు అద్దుకున్న గొబ్బెమ్మలు.. హరిదాసు కీర్తనలు.. జంగమ దేవర దీవెనలు.. గంగిరెద్దులు, పిండివంటలు ఘుమఘుములు... పేకాటలు.. పిల్లలు కేరింతలు.. ఇవన్నీ సంక్రాంతి పండుగలో చోటుచేసుకునే దృశ్యాలు. ప్రధానంగా పల్లెల్లో సంక్రాంతి సంబరాలే వేరు. ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లిన వలస జీవులు ఎక్కడ ఉన్నా.. సంక్రాంతిని పురస్కరించుకునేందుకు స్వగ్రామాలకు చేరుకుంటారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులతో సరదాగా గడుపుతారు. తొలిరోజు భోగిమంటలు వేసి కొత్త జీవితాలకు శ్రీకారం చుడతారు. రెండో రోజు పితృదేవతలకు పూజిస్తారు. మూడో రోజు పశువులకు శుభాకాంక్షలు చెప్పే కనుము, మరుసటి రోజున చిన్నపిల్లలు పండుగగా జరుపుకునే ముక్కకనుముతో సంక్రాంతి ఉత్సవాలు ముగుస్తాయి. ఇప్పటికే వలసజీవులు స్వగ్రామాలకు చేరుకోగా.. పల్లెలు కళకళలాడుతున్నాయి. ప్రధాన రహదారులు, కూడళ్లు, మార్కెట్లు జనాలతో రద్దీగా కనిపిస్తున్నాయి.నేడు భోగి పండుగ మూడు రోజుల్లో మొదటిది భోగి. సోమవారం భోగి పండుగను జరుపుకొనేందుకు జిల్లావాసులు సిద్ధమయ్యారు. వేకువజామునే భోగి మంటలు వేసి.. భోగభాగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు సిద్ధించాలని ప్రజలంతా కోరుతుంటారు. ఇంట్లో ఉన్న పాత చీపుర్లు, తట్టలు, విరిగిపోయిన వస్తువులు మంటల్లో వేసి కొత్త జీవితాన్ని ప్రసాదించాలని వేడుకుంటారు. కొన్ని ఇళ్లలో ఇదే రోజున పిల్లలు, పెద్దలు కొత్త దుస్తులు ధరిస్తారు. భోగి పండ్లు పిల్లల తలపై పోస్తారు. దీనివల్ల పిల్లలకు దిష్టి తగలకుండా ఉంటుందని గ్రామీణుల నమ్మకం. అలాగే మంగళవారం సంక్రాంతి పండుగ చేసుకోనున్నారు. ఆ రోజున ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పుణ్యకాలం ఉందని పండితులు తెలిపారు. అలాగే బుధవారం నాడు కనుమ పండుగ చేసుకోనున్నారు. ఆ రోజున రైతులు పశువులను పూజిస్తారు. 16న ముక్కనుమ నిర్వహిస్తారు. సంప్రదాయం ప్రకారం చిన్నారులకు చెవులు, ముక్కు కుట్టడం వంటివి చేస్తారు.



# ఇంద్రప్రస్థ లేఅవుట్లో మహిళలకు ముగ్గుల పోటీలు

**ముగ్గుల పోటీలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సినీనటులు వర్షిని,శ్రీషా**

**ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేసిన సినీనటులు**









**నెల్లూరు,జనవరి13,నవభూమి:** తేజు డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెంలో ఉన్న ఇంద్రప్రస్థ లేఔట్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథులుగా సినీ నటులు వర్షిని,శ్రీషాలు పాల్గొని.. ముగ్గుల పోటీల్లో గెలుపు పొందిన మహిళలకు సినీ నటులు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా సినీ నటులు మాట్లాడుతూ తేజు డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి లేఔట్లు బెంగళూరు,హైదరాబాద్ పెద్ద పెద్ద నగరాలతో పాటు నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెంలో 100 ఎకరాల లేఅవుట్ ఉందని.. ప్లాట్ కొనుగోలు చేసే వారందరూ ఇంద్రప్రస్థ లేఔట్ ను సందర్శించి.. ఆదరించాలని కోరారు.నెల్లూరు జిల్లా ప్రజలందరూకి సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం తేజు డెవలపర్స్ ఎండి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఇంద్రప్రస్థ లేఔట్ లో సరసమైన ధరలకే ఫ్లాట్ అందుబాటులో ఉన్నాయని.. కస్టమర్లు ప్లాట్లకు పెట్టిన పెట్టుబడి.. రాబోయే రోజుల్లో పెట్టుబడి పెరుగుతుందని.. కస్టమర్లు ఇంద్రప్రస్థలో ప్లాట్స్ కొనుగోలు చేసి.. ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి,తేజు డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### తిక్కవరపాడులో గత 12సంవత్సరాల నుంచి క్రికెట్,వాలీబాల్ ఆటల

# పోటీలు నిర్వహిస్తున్నాం

- సంక్రాంతి పండుగ అంటేనే.. గుర్తుకొచ్చేది ఆటల పోటీలు
- గెలుపొందిన క్రీడాకారులకు సిఐ చేతుల మీదుగా బహుమతులు
- క్రికెట్,వాలీబాల్ పోటీలను సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- ఆటల పోటీల నిర్వహకులు కొప్పాలు సిద్ధార్థ
- అట్టహాసంగా ప్రారంభమైన క్రికెట్,వాలీబాల్ ఆటల పోటీలు





**నెల్లూరు,జనవరి 13,-నవభూమి:** కోడి పందాలు,పేకాట,పలు రకాల జూదం ఆటలకు నేటి యువత అలవాటు పడకుండా యువతకు సరైన మార్గంలో నడుచుకోవాలనే ఉద్దేశంతో సంక్రాంతి పండుగ సందర్భంగా తిక్కవరపాడు గ్రామంలో గత 12సంవత్సరాల నుంచి క్రికెట్, వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని.. ఈ ఆటల పోటీల్లో స్థానిక యువకులంతా ఒకే చోట కలుసుకొని ఈ ఆటల పోటీలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఆటల పోటీల నిర్వహకులు కొప్పాలు సిద్ధార్థ తెలియజేశారు.నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం మండలం పరిధిలో తిక్కవరపాడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్,వాలీబాల్ ఆటల పోటీలు హోరాహోరీగా జరుగుతుంది.ఈ సందర్భంగా ఆటల పోటీల నిర్వాహకులు సిద్ధార్థ మాట్లాడుతూ కొప్పాలు వెంకటేశ్వర్లు అయినా తన నాన్న పేరుమీద తిక్కవరపాడులో గత 12 సంవత్సరాలు నుంచి క్రికెట్,వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.13,14,15 తేదీలలో క్రికెట్,వాలీబాల్ ఆటల పోటీలు హోరాహోరీగా కొనసాగుతాయని.. గెలుపు పొందిన క్రీడాకారులకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు.క్రికెట్ క్రీడాకారులకు మొదటి బహుమతి 7వేలు రూపాయలు,తృతీయ 4వేలు రూపాయలు,వాలీబాల్ క్రీడాకారులకు మొదటి బహుమతి 5వేల రూపాయలు,తృతీయ బహుమతి 3వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.15వ తేదీన సాయంత్రం బహుమతుల ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటాచలం సీఐ పాల్గొంటారని.. సిఐ చేతుల మీదుగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. క్రికెట్,వాలీబాల్ ఆటల పోటీల కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆటల పోటీల నిర్వాహకులు,బంధుమిత్రులు, స్థానిక యువకులు క్రీడాకారులు,పాల్గొన్నారు.

# మినీ గోకులం షెడ్లను ప్రారంభించిన తెదేపా మండల నాయకులు

**ఎమ్మిగనూరు జనవరి 13 -నవభూమి:** మినీ గోకులం షెడ్లను నందవరం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ప్రారంభించారు.రైతులు వేసే పంటలకు లాభాలు వస్తే గ్రామానికి, నియోజకవర్గాలని, రాష్ట్రానికి లాభం వచ్చినట్లేనని, కూటమి ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని మండల నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ ఖాసీంవలి , బండే గురుస్వామి అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నందవరం మండలం మచాపూరం, నదికైరవాడి గ్రామాలలో మినీ గోకులం షెడ్డు నిర్మాణం పూర్తి అయిన వాటిని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండలం నాయకులు క్లస్టర్ ఇంచార్జి ఖాసింవలి, బండే గురుస్వామి,చేతులు మీదుగా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలం నాయకులు మాట్లాడుతూ 90 శాతం సబ్సిడీతో పశువుల షెడ్ నిర్మాణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలా సహకారంతో ఇటువంటివి షెడ్డు లను నిర్మాణం చేపట్టడం, రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఇంటి ముందు రోడ్డు వేయలేని పరిస్థితికి తీసుకోచ్చారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో పశువులకు భీమా సౌకర్యం కల్పిస్తూ, పశువుల ఆరోగ్యం కోసం కూటమి ప్రభుత్వం ఎంతో శ్రద్దా పెట్టిందన్నారు. ఈకార్యక్రమంలో నందవరం మండల ఐటీడీపీ అధ్యక్షులు నదికైరవాడి వీరేష్, టిడిపి మండల నాయకులు కనకవీడు డబ్బు ఈరన్న,ఉదయ్ గౌడ్,మిట్ట సోమపూరం వీరేష్,సత్య రెడ్డి,బజారి, మాచాపురం షేక్షావలి,వీరారెడ్డి,సామెలు, మారెప్ప,కృష్ణ,బసప్ప, జనసేన నాయకు యల్లప్ప,గ్రామీణ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# పోలీసులకు బకాయిల చెల్లింపుపై హర్షం

## పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ముఖ్యసలహాదారు అద్దేపల్లి గణపతి



**బాపట్ల -నవభూమి:** పోలీసు ఉద్యోగులకి రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగకు తీపి కబురు వినిపించిందని ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికారుల సంఘం ముఖ్యసలహాదారు అద్దేపల్లి గణపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం నుండి పెండిరగ్ లో ఉన్న జనవరి-2024 కు సంబంధించిన ఏఎస్ఎల్ఎస్ బకాయిలు, జూన్ 2024 వరకు సప్లమెంటరీ ఎస్ఎల్ఎస్ బిల్స్, జీఎఫ్ , సీపీఎస్ ఉద్యోగుల బకాయిలను వెంటనే మంజూరు చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారని సంక్రాంతి పండుగ సందర్భంగా బకాయిలు పోలీసుల ఖాతాల్లో జమ కావడంతో పోలీసు కుటుంబాలు వర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పోలీసు అధికారుల సంఘం, పోలీసు సిబ్బంది ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# ముగిసిన మేలుకొలుపు కార్యక్రమాలు



**మాడుగుల జనవరి 13 నవభూమి** : ధనుర్మాసం పురస్కరించుకుని ప్రతి రోజూ తెల్లవారు జామున పురవీధుల్లో నిర్వహించే మేలుకొలుపు కార్యక్రమాలు సోమవారం ముగిశాయి.మాడుగుల మండలం లోని గత నెల రోజులుగా తెల్లవారు జామున పురవీధుల్లో దైవ నామస్మరణ చేస్తూ , ముక్కోటి దేవతలను స్మరించుకుంటూ వారిని భక్తి గీతాలు పాడుతూ మేలుకోలుపేవారు.గత నెల రోజులుగా సీతారామ భక్త బృందం ఆధ్వర్యం లో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించేవారు.ముగిసిన మేలుకొలుపు కార్యక్రమంలో పీ.బలరాం , జి.శ్రీను తదితరులు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా భోగ భాగ్యాలతో వెల్లివిరియాలి

## తాండ్ర సాంబశివరావు

**బాపట్ల -నవభూమి:** ప్రతి ఇంటా భోగ భాగ్యాలుతో వెల్లివిరియాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు.సంక్రాంతి సంబరాలలో భాగంగా టిడిపి రాష్ట్ర మహిళా ఆర్గన్కైజింగ్ సెక్రటరీ,మాజీ ఎంపీపీ మానం విజేత ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం విజయలక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన భోగి మంటల కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానం విజేత స్వయంగా మహిళలతో కలిసి భోగి మంటల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఆట పాటలతో ఉత్తేజపరుస్తూ తెలుగు సాంప్రదాయాలను ఆచరిస్తూ ఆచరించడం హర్శించ దగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో మానం విజేత కుటుంబ సభ్యులు,బుద్దాం మాజీ ఉపసర్పంచ్ భాస్కర రాజు,ఎంఎస్ సాఫ్ట్ వేర్ అధినేత శేషు,అడ్వకేట్ దుద్దుకురి భాస్కరరావుల కుటుంబ సభ్యులతో పాటు మహిళలు మాజీ సైనికుల ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేషరెడ్డి,ట్రెజరర్ పువ్వాడ యల్ల మంద,డి.వెంకటేశ్వర్లు,రుక్మమదరరావు,కళ్యాణ్ పాల్గొన్నారు.



# కారు ఢీకొని వ్యక్తి మృతి



**బాపట్ల -నవభూమి:** నాగేంద్రపురం హైవేపై కారు ఢీకొని బ్కెక్ మెకానిక్ కావూరి సుబ్బారెడ్డి మృతి చెందారు.నాగేంద్రాపురం నుంచి పొలం పనులు చూసుకొని ఇంటికీ వెళ్తున్న సమయంలో కారు ఢీకొని మృతి చెందారని వారి సమీప బంధువు తెలియజేశారు. హైదరాబాద్ వాసులు తిరుపతి వెళ్లి తిరుగు ప్రయాణంలో పర్యాటక కేంద్రమైన బాపట్ల బీచ్ సూర్యలంక కేంద్రానికి వస్తున్న తరుణంలో జరిగిన ప్రమాదం జరిగిందని తెలిపారు.సూర్యలంకబీచ్‌కి దారి తెలుసుకుని వస్తుండగా పెద్దాయన రోడ్డు దాటుతుండగా మేము హారన్ కొట్టమని హైదరాబాద్ వాసులు తెలిపారు.మేము చూస్తుండగానే ముందుకు వచ్చేసాడని కారులోని వారు తెలిపారు.

# కోడి పందెం రాయుళ్లు అరెస్ట్

**బాపట్ల -నవభూమి:** పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు ఎస్సై సురేష్‌కు



వచ్చిన సమాచారంతో స్టేషన్ సిబ్బందిని వెంట బెట్టుకుని ఇంకొల్లు మండలంలోని పావులూరు గ్రామ శివారులలో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరాలపై సోమవారం రైడ్ చేసి కోడి పందాలు ఆడుతున్న 6గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రెండు పందెం కోళ్లను స్వాధీనం చేసుకొని రూ.1300 నగదు సీజ్ చేశారు.సంక్రాంతి ముసుగులో జరిగే ఆసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో కోడిపందాలు, జూదం,ఇతర అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేసేందు చీరాల సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.

# పేకాట ఆడుతున్న 12 మంది అరెస్ట్

**బాపట్ల -నవభూమి:** సంక్రాంతి ముసుగులో జరిగే ఆసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో కోడిపందాలు, జూదం,ఇతర అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేసేందు చీరాల సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.బాపట్ల జిల్లా వేటపాలెం మండల పరిధిలోని విఙ్నేశ్వర కాలనీలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు వారి సిబ్బంది పేకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ. 16,100 నగదును సీజ్ చేశారు.



# కోడిపందాలు ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్



**బాపట్ల -నవభూమి:** బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఉత్తర్వులు మేరకు రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు ఆదేశాలతో నగరం ఎస్సై బండ్ల భార్గవ్ వారి సిబ్బంది సోమవారం కోడిపందాల స్థావరాలపై రైడ్‌లు నిర్వహించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా నగరం మండలం గాలివారిపాలెం పొలాలలో కోడిపందాలు నిర్వహిస్తున్నారని రాబడిన సమాచారం మేరకు నగరం ఎస్సై వారి సిబ్బంది రైడ్ నిర్వహించి కోడిపందాలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి రెండు పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు.సంక్రాంతి సందర్భంగా ఎవరైనా కోడిపందాలు,పేకాట వంటి చట్ట వ్యతిరేక జూద క్రీడల్లో పాల్గొన్న,నిర్వహించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.బాపట్ల ఎస్పీ ఉత్తర్వుల మేరకు నగరం మండలంలో ఎటువంటి కోడిపందాలు పేకాట గుండాట వంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉండుట కొరకు ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా నగరం సెంటర్‌లో ఫ్లెక్సీలను నగరం ఎస్సై ఏర్పాటు చేశారు.

# బాపట్ల జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులుఅధికారులు

**బాపట్ల-నవభూమి:** సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్,ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో మెలగాలని,పాడిపంటలు,అష్ట ఐశ్వర్యాలతో తలతూగలని కోరారు.సంక్రాంతి పండుగ సంబరాలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రజల సహకారంతోనే అభివృద్ధి

**పర్చూరు, -నవభూమి:** ప్రభుత్వంతో పాటు ప్రజల సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఏ లూరి సాంబశివరావు అన్నారు. పర్చూరులో రూ.కోటి వ్యయంతో దాతల సహకా రం, ఎమ్మెల్యే ఏలూరి సౌజన్యంతో నిర్మించిన హిందూ శ్మశానవాటికను ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. మహాప్రస్థాన కమిటీ అధ్యక్షుడు కఠారి సురేంద్రబాబు ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏలూరి మాట్లాడుతూ దాతల సహకారం, గ్రామస్థుల ఐక్యతకు ఈ శ్మశానవాటిక నిదర్శనమన్నారు. ప్రజల చివరి మజిలీ ప్రశాంతంగా పూర్తయ్యేలా అన్ని వసతులతో శ్మశానవాటిక నిర్మాణానికి కమిటీ కృషిని ఆయన అభినందించారు. మహాప్రస్థా నం అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన కఠారి శ్రీకృష్ణ జ్ఞాపకార్థం డిప్యూటీ కలెక్టర్ కఠారి రమేష్ నాయుడు, ధర్మపత్ని కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ నాగజ్యోతి చూపిన చొరవను ఏలూరి కొనియాడారు. దాతల నుంచి విరాళాలను సేకరించి శ్మశానాన్ని అభివృద్ధి చేసిన కఠారి సురేంద్రబాబును అభినందించారు. అనంతరం రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు ఉప్పుటూరి మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధిలో ఎమ్మెల్యే ఏలూరి సహకారం ఎనలేనిదన్నారు. అనంతరం శ్మశానవాటికలోని వివిధ భవనాలు, శిలాఫలకాలు, మహాశివుని విగ్రహాన్ని ఎమ్మెల్యే ఏలూరి తదితరులు ప్రారంభించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్ మెంట్ చైర్మన్ సలగల రాజశేఖర్, పల్లా గిరిజారాయుడు, నర్రా వెంకట్, ఒగ్గిశెట్టి గోవిందరాజులు, కోట హరిప్రసాద్, ఒగ్గిశెట్టి నరసింహం, కొల్లా వెంకన్న, మంగళగిరి కోటేశ్వరరావు, రావి సత్యనారాయణ, గడ్డిపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.